అమెరికా తెలుగుసంఘం - అమృత్‌కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

# పచ్చల పేరు



- ఐతా చంద్రయ్య

"ఏయ్... దొంగ ముం..! బయటకు రావే!" కానిస్టేబుల్ కనకాంబరం తోడేలు అరుపుకు గుడిసె తాటాకులు తల్లడిల్లిపోయినై.

జవాబు రాలేదు.

కనకాంబరం అరికాలు మంట ఖాకీ డ్రెస్సు ద్వారా పాకి కపాలానికెక్కింది. " ఏయ్! మంగీ... రావెమే...!" కీచుగొంతు ఒకవైపు. మరోవైపు తాటాకు తలుపు మీద లాఠీతో బాదుతున్నాడు. "నీయవ్వ... పోలీసోడంటే... సోపాల్లకు పోయే పోరడనుకున్నవా?" గట్టిగా దబాయించాడు.



సూర్యకిరణాలు బలం పుంజుకుంటున్నాయప్పుడే. "ఎవరో గానీ... జెరఉండవే... తానం జేత్తున్నా!" లోపలినుండి మంగి గొంతు.

"తానం జేస్తుందటా!" కిసుక్కుమన్నాడు కనకాంబరం.

లాఠీ చంకలో కెళ్ళింది. ఎఱ్ఱటోపీ ఎడమచేతికొచ్చింది. కుడిచెయ్యి బుఱ్ఱగోకింది. సకిలింపుకు పదహారు పళ్ళ ప్రదర్శన జరిగింది. గొఱ్ఱెబొచ్చు మూతికతికించినట్టున్న మీసాలు లేచి నిల్చున్నాయి.

"తానమా, గీనమా! నక్రాలు జేస్తుందేమో!" రమేష్‌కు కోపమొస్తుంది.

రమేష్ పార్వతమ్మ పెద్దల్లుడు.

"ఆహా! ఆ మసిబట్ట మొఖానికింక స్నానమా! ఏనుగుతోలు దెచ్చి ఉతికినట్టే ఉంది".సుకుమారి ఎడమ చేతి వేలు ముక్కుమీద వాలింది, కుడి చెయ్యి గాల్లో తిరిగింది.

సుకుమారి రమేష్ భార్యామణి. పార్వతమ్మ పెద్దకూతురు.

"కొంపదీసి....ఆ దొంగమంగి వెనక నుండి ఉడాయించదు గదా!"రఘురాం పళ్లు పటపట లాడినై.

రఘురాం పార్వతమ్మ చిన్నల్లుడు.

"దరిద్రం ముం..కెంత ధైర్యం. గంత పెద్ద దొంగతనం చేసిందానికి ఉడాయించుడో లెక్కనా?' తమలపాకు ఉమ్మేసి తమాషాగా నవ్వేసింది జానకి.

జానకి రఘురాం పెళ్ళాం. పార్వతమ్మ చిన్న కూతురు.

కుడితిలో పడ్డ ఎలుక పిల్లలా - కనకాంబరానికేమీ తోచలేదు. చేతి కఱ్ఱ బుఱ్ఱ మీద తచ్చాడుతుంది. చూపులు తాటాకుల్లోకెళ్ళి పోతున్నాయి.

పార్వతమ్మ జమీందారిణి. పులి ఒక్క పడినా పులి చారలు ఒక్క పడవుగదా! భర్త స్వర్గవాసానికెళ్ళా, విడిచి పెట్టిపోయిన వెయ్యి ఎకరాలను వందలకు తగ్గించి భూపరిమితి చట్టం రెక్కల్లో చిక్కకుండా తప్పించుకుంది. ఉన్నొక్క కొడుకును అమెరికా పంపించింది. అమెరికాలో పెద్ద చదువులు ముగించి అక్కడే సెటిలాయాడతడు. తల్లికెప్పుడూ ఉత్తరాలు రాస్తుంటాడు - రమ్మని.

ఉన్న ఊళ్ళో మంచి సంబంధాలు చూచి ఇద్దరాడపిల్లల పెళ్ళిళ్ళు ఘనంగా చేసి అడిగినంత కట్నం ముట్టజెప్పే సరికి వందల ఎకరాలు పదుల్లో

## మీకు తెలుసా?

కిడ్నీలో ఏర్పడే రాళ్లను కరిగించే శక్తి తులసి రసానికి ఉన్నది. అరగ్లాసు రసంలో ఒక టీ స్పూన్ తేనె కలిపి త్రాగితే కిడ్నీలో రాళ్లు కరుగుతాయి. ప్రతిరోజూ ఒకసారి చొప్పున ఆరు నెలలు క్రమం తప్పకుండా చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

-ముద్దా రమణ,
ఎస్. సడ్లపల్లి (పోస్టు),
హిందూపురం, అనంతపురం జిల్లా.

కొచ్చినై. సారెలు, బారసాల సంబరాలకు అది గూడా హారతి కర్పూరంలా హరించుకుపోయింది. కాని... నలభయేళ్ళ క్రితం తన పెళ్ళిలో కన్నతల్లి ప్రేమతో మెడలో వేసిన పచ్చల పేరును మాత్రం ప్రాణప్రదంగా కాపాడుకుంది. ఆనాటి పచ్చల పేరంటే....అల్లాటప్పాది కాదు మరి. మేలిమి బంగారు ఆకుల మధ్య అందంగా చెక్కి పొదిగిన ఆకుపచ్చ బిళ్ళల్తో ధగధగా మెరిసిపోతుంది. చూస్తేనే కళ్ళు జిగేల్ మంటాయి.

"ఇహ ఈ వయసులో ఒక్కదాన్ని ఉండలేను. నా కొడుకు రమ్మంటున్నాడు. అమెరికాకు పోతా, ఇక్కడ నాకింకేమీ మిగలలేదు గిడా!"అన్నదో సారి పార్వతమ్మ కూతుళ్ళతో.

"ఐతే....ఆ పచ్చల పేరు నాకిచ్చెయ్యమ్మా!" టప్పున అడిగింది జానకి. క్విజ్ పోటీల్లో బజర్ మోగించినట్టు.

"అమ్మా! ఆ పచ్చల పేరును మీ అమ్మ నీకిచ్చింది. నువు నాకిచ్చెయ్. నేను నా పెద్ద కూతురు కిచ్చేస్తా. మనం తర తరాలుగా అమ్మమ్మనందులో చూచుకోవచ్చు గదే!"గారాబంగా - చిన్న పిల్లలా అడిగింది సుకుమారి. జానకి చురచుర చూచింది.

అంతా గమనించిన పార్వతమ్మ నవ్వూరుకుంది.

కూతుళ్ళ దృష్టంతా పచ్చల పేరు మీదనే కేంద్రీకృతమైంది. దాన్నెలాగైనా సొంతం చేసుకోవాలని పోటీలు పడ్తున్నారు.

దీపావళి పండక్కి అల్లుళ్ళూ, పిల్లలతో వచ్చారు కూతుళ్ళు. హారతులయ్యాక వసారాలో కూచున్నారు సరదాగా. పిల్లలు టపాసులు కాలుస్తున్నారు.

"అదృష్టముంటే మా అమ్మదే. అమెరికా వెళ్తుంది అన్నట్టూ...ఆ పచ్చల పేరు నాకిచ్చి వెళ్లమ్మా! అమెరికాలో అన్నయ్య నీకలాటివెన్నో కొనిస్తాడు" తల్లి ఒళ్ళో తలానించి అడిగింది జానకి.

సుకుమారి గుండె చెడుగుడాడింది.

"అదెట్లా? నేను పెద్దదాన్ని, నాకు ముగ్గురాడ పిల్లలు. పచ్చల పేరు మెడలో ఉంటే నేను లక్ష్మీదేవిలా ఉంటానట. అది నాకే ఇచ్చివెళ్ళమ్మా! దానికి బదులు నీకు రెండు రవ్వల నెక్లెసులు కొనివ్వమని అన్నయ్యకుత్తరం రాసేస్తా!"బుగ్గలు నిమిరి భుజమ్మీద ఒరిగింది.

"అదేం కుదరదక్కా! నేను చిన్నదాన్ని, నాకోరిక చెల్లించాల్సిందే!"తగవుకు దిగింది జానకి - అక్కను గుడ్ల గూబలా చూస్తూ.

"నువ్వెంత అరిచి గీపెట్టినా అమ్మ దాన్ని తన మనవరాలు అంటే నా కూతురుకే ఇస్తుంది. నువ్వనవసరంగా అడ్డు పడకే జానకీ!"గుడ్లురిమి యుద్ధానికి దిగింది సుకుమారి. అరగంటఅలా సాగింది.

"అబ్బా! దాని సంగతిప్పుడెందుకే, నేను ఒంటరిగా అమెరికా దాకా ఎట్లా వెళ్ళాలని ఆగమైపోతున్నా!"ఇద్దర్నీ సముదాయించింది పార్వతమ్మ.

మర్నాడు అంతా వెళ్ళిపోయారు.

అదే రోజు అర్ధరాత్రి కడుపు నొప్పితో మెలికలు తిరిగిపోయింది పార్వతమ్మ. ఎప్పుడూ కనిపెట్టుకునుండే పని మనిషి మంగి బెంబేలెత్తి పోయింది. అమ్మగారి అవస్త చూడలేక పోయింది. గుండెలు బాదుకుంటూ సుకుమారి ఇంటికి పరుగెత్తి తలుపులు తట్టింది. కోపంగా తెరుచుకున్నాయి తలుపులు. సంగతి విన్న సుకుమారి-

"ఆఫ్టరాల్ కడుపునొప్పికి అంత ఆగమెందుకే! మా ఆయన ఊళ్ళో లేడు. ఇంత రాత్రి పిల్లలనిడిచి పెట్టి ఎట్లా రావాలె?" మింగేస్తానన్నట్టు చూచి దబుక్కున మూసుకుంది తలుపులు.

అదే పరుగులతో జానకి ఇంటికెళ్ళి లేపింది.

"నీబొంద మునగా! ఏదో కొంపమునిగి పోయినట్టు గీ మాత్రానికే కమ్మని నిద్ర చెడగొట్టివేందే! జెర్రంత కడుపు నొప్పికి జగాలు మునుగుతయా? జిందాతిలస్మాత్ తాగించుపో!"చీవాట్లు పెట్టి చిటుక్కున మూసుకుంది.

గుడ్లల్ల నీళ్ళు గుడ్లల్ల కుక్కుకుంటూ విషయమంతా చెప్పేసింది మంగి. పార్వతమ్మ మనస్సు పరిపరి విధాల ఘోషించింది. నొప్పితో అల్లాడిపోతుంది. మరో వైపు గుండె చెరువై పోయింది

"ఇంక నేను బతకనే మంగీ...ముగ్గురు ల్లలున్నా ఏం లాభం? ముదనష్టపు బతుకై 'యిందే...! అంటూ ఒడ్డుకేసిన చేప పిల్లలా ట్టుకుంది.

మంగి గుండెల్లో గుండు సూదులు గుచ్చుకున్నై. క్తినంతా కూడదీసుకుని తానే డాక్టరు కోసం రుగెత్తింది. డాక్టరు బాబు కాళ్ళా వేళ్ళాపడి వెక్కి క్కి ఏడుస్తూ పట్టుకొచ్చింది. ఇంజక్షన్‌తో నొప్పి గ్గింది. తెల్లారే సరికల్లా పార్వతమ్మ మామూలు నిషైపోయింది.

పెళ్ళి ముహుర్తాని కొచ్చిన పేరంటాల వాళ్ళలా దయం కాఫీ టిఫిన్లు ముగించుకొచ్చారు కూతుళ్ళు. ల్లి మెడలో పచ్చల పేరు కన్పించకలేదు. నిశ్చేష్టులై యారు. దవడ కండరాలు బిగుసుకు పోయినై.

"పచ్చల పేరేమైందమ్మా?" అడిగారు కోరస్‌గా.

పేగు చించుకు పుట్టిన బిడ్డలకు పెంచి షించిన తల్లికంటే పచ్చలపేరే ఎక్కువైందన్నమాట. ర్వతమ్మ పెదాల మీద నిర్జీవమైన నవ్వు మెరిసి ాయమైంది.

"చెప్పమ్మా! పచ్చల పేరేమైందీ? రెట్టించింది నకి.

"చెప్పవే... పచ్చల పేరైమైందే!" అసహనంతో గిపోతుంది సుకుమారి.

ఇద్దరి మొహాలను పరీక్షగా చూచి "'ప్చ్' పోయిం' అంటూ పెదాలు చప్పరించింది పార్వతమ్మ.

వెంటనే పోలీసు రిపోర్టిచ్చారు అల్లుళ్ళు. మార్వాడీ పోలీసుల చేతికి చిక్కిందా పేరు.

"నీకిది ఎవరమ్మారూ!" అనేశాడా మార్వాడి జిల్లా స్పెకతడు దగ్గరి చుట్టం.

వెంటనే పని మనిషి మంగి కళ్ళలో కదలాడింది. తవరకొచ్చింది.

కనకాంబరం కళ్ళలో రఘురామిచ్చిన యాభై తం కదలాడింది. విశ్వాసంకల కుక్కలా శాడతనివైపు సైగ దొరికింది. నరాల్లో రక్తం పషమై పొంగింది.

"ఏయ్ మంగీ! తలుపు తియ్యవేమే! నాకే కా యిస్తవా?" బలంగా తన్నాడు తాటాకుల ంపును. దరిద్రుడి కోపంలా కుప్ప కూలిందది. తా లోపలికెళ్ళారు.

చీరకట్టుకుంటున్న మంగి సిగ్గుతో కుంచించుకు యింది. ఇదన్యాయమాని అరిచింది. నాకేమీ తెలియదని మొత్తుకుంది.

బరబరా లాకెళ్ళారు స్టేషన్‌కు. మంగి లబలబ మొత్తుకుంటూనే ఉంది.

యస్సై లాఠీ మంగి వీపు మీద వీరవిహారం చేసింది. "నీ యమ్మ....నీ కండ్లకు కావురమెక్కినాదే! పాపమన్న పార్వతమ్మకే టోపీ వేస్తావే పోరీ!" తిట్ల పురాణం సాగుతూనే ఉంది. మంగి విలవిల్లాడిపోతుంది.

"నాకు దొంగతనం తెల్వదు దొరా!" అంటూ యస్సై కాళ్ళు పట్టుకు బతిమాలింది. బూటు కాలు విదిలింపుకు గజం దూరంలో పడిపోయింది.

"నేనా పచ్చల పేరు తియ్యలేద్దొరా. కావాలంటే పెద్ద దొర్సానినే అడుగుండ్రయ్యా!" అంటూ రెండు చేతులెత్తి దండం బెట్టింది. కన్నీరును కొంగుతో తుడచుకునే బలం లేక నీరసపడి పోతుంది. కనకాంబరం వైపు బేలగా చూచింది.

కనకాంబర్ ఎదలో ఏదో కదలాడింది.

"వెళ్ళి ఆ పార్వతమ్మనే అడుగుదాం సార్!" అన్నాడు వినయంగా-

అంతా అక్కడికెళ్లారు. అంతా చెప్పేశారు.

"నేనా పచ్చల పేరు తియ్యలేదు దొర్సానీ, వీల్లు నన్ను సంపేత్తున్నరమ్మా!" బోరుమని పార్వతమ్మ కాళ్ళుచుట్టేసింది మంగి.

పార్వతమ్మ పంచప్రాణాలు విలవిల్లాడాయి.

"దొంగతనం జరిగిందని నేనన్నానా?" యస్సై వైపు తీక్షణంగా చూచింది. "నా పచ్చల పేరును నేనే అమ్ముకున్నాను".

"అబ్బా... అది కాదమ్మా.... నువ్వొర్తి అమాయకురాలివి....." ఇంకేదో అనబోయింది జానికి.

"అమాయకురాలు మంగి. దానికే పాపమూ తెల్వదు. నాకు మందులిచ్చిన డాక్టరుకు నేనే పచ్చల పేరిచ్చి అమ్ముమన్నాను. అతని ఫీజు తీసుకుని మిగిలిన డబ్బు మంగికియ్యమన్నాను. ఆ సంగతింకా మంగికి తెల్వదు. కడుపున పుట్టిన కూతుళ్ళ కంటే నాకళ్ళ కాడ పడున్న మంగే నాకు నిజమైన ఆత్మ బంధువు. లేకపోతే నేనీపాటికి పరలోకంలో ఉండేదాన్ని" పార్వతమ్మ ఎదపొంగి కళ్ళల్లో నీళ్ళు తిరిగినై.

"అమ్మా.....!" కూతుళ్ళ గొంతులో పచ్చి వెలక్కాయ.

"ఔను, నేను రేపే అమెరికా వెళ్తున్నా. మీ అన్నయ్య వీసా అదీ పంపించాడు". అని విసవిసా లోపలికెళ్ళిపోయింది.

సూర్యుడు నడినెత్తిమీదికొచ్చాడు.

## పరిచయం



పూర్తిపేరు : ఐతా చంద్రయ్య

జన్మస్థలం : చింతపాడు గ్రామం, సిద్ధిపేట మండలం

వృత్తి : తపాలా శాఖలో పబ్లిక్ రిలేషన్ ఇన్‌స్పెక్టర్.
(సిద్ధిపేట ప్రధాన కార్యాలయంలో)

1986లో జాగృతి కవితల పోటీలో, 1987లో జాగృతి మినీ కథల పోటీలో, 1988 జాతీయ విప్లవజ్యోతి కావ్యానికి, (వేముగంటి సాహితీ పురస్కార ప్రదానం) 1989లో సాధన కథల పోటీలో, 1991లో జలధి కథల పోటీలో బహుమతులు లభించాయి.

కవితలు ఆరు, కథా సంకలనాలు ఐదు, నాటిక ఒకటి, నవల ఒకటి ప్రచురింపబడ్డాయి. కొన్ని కవితలూ, కథలూ, నాటికలూ రేడియోలో ప్రసారమయ్యాయి,

- ఐతా చంద్రయ్య,
ఇంటి నం. 4-4-11, శేర్‌పురా,
సిద్ధిపేట - 502103.